లోకం పోకడ



రైతులతో పరిహాసమాడొద్దు

- పంట నష్టపోయినా ఉదారంగా ఆదుకోలేరా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ వంచనతో మరోసారి ముంచిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు దుయ్యబట్టారు. రైతులతో పరిహాసాలాడొద్దని హెచ్చరించారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, కంటి తుడుపు చర్యగా కేవలం 79,574 ఎకరాలకే పరిహారం ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పంట నష్టం అంచనాలను ప్రభుత్వం ఎందుకు ఇష్టారీతిగా మార్చివేసిందని ప్రశ్నించారు. 3.35 లక్షల ఎకరాలు ఎట్లా తగ్గిపోయాయని నిలదీశారు. అపార నష్టంతో అల్లాడుతున్న రైతులను ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా? మానవత్వం ప్రదర్శించలేరా? 5.2 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా? అని సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులు పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి, రాళ్లు, ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి ప్రభుత్వం ఇచ్చే రూ.10 వేలు ఏమూలకూ సరిపోవని పేర్కొన్నారు. రుణమాఫీలో దగా జరిగిందని, రైతుభరోసా జాడా లేకుండా పోయిందని ఆఖరికి వరదలు ముంచెత్తి నష్టాలు, కష్టాలతో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవాలని సూచించారు.

మంత్రి సురేఖపై పరువు నష్టం దావా

మొదటిపేజీ తరువాయి...

గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకుపైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి ప్రపంచ దేశాలనుంచి పెట్టుబడులు సాధించేందుకు రాష్ట్రం తరపున విదేశాల్లో జరిగిన అనేక సమావేశాలకు హాజరయ్యానని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అంకితభావంతో పనిచేసి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సైతం అందుకున్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై మంత్రి సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని, ఆమె వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను, సోషల్ మీడియాలోని కథనాలను, పలు టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తంచేసి కోర్టుకు సమర్పించారు. పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు. కొండా సురేఖ గతంలో కూడా ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేసి, ఎన్నికల సంఘంతో చీవాట్లు తిన్న విషయాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలను రాజకీయపరమైన వ్యాఖ్యలుగా మాత్రమే కాకుండా ప్రణాళికబద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కేటీఆర్ తన పిటిషన్‌లోవిజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కోర్టును కోరారు. త్వరలోనే పరువు నష్టం తాలూకు సివిల్ దావాను సైతం కేటీఆర్ నమోదు చేసే అవకాశం ఉన్నదని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

23న కోర్టుకు రండి

- కొండా సురేఖకు కోర్టు నోటీసులు

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): మంత్రి కొండా సురేఖ 23న కోర్టుకు హాజరు కావాలంటూ ప్రజాప్రతినిధుల కోర్టు మేజిస్ట్రేట్ శ్రీదేవి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. అక్కినేని నాగార్జున దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌పై వాంగ్మూలాలను నమోదు చేసిన కోర్టు ప్రత్యర్థికి అవకాశం కల్పించింది. 222 బీఎన్ఎస్ఎస్ రెడ్‌విత్, 223 బీఎన్ఎస్ఎస్ ప్రకారం ప్రత్యర్థి సంజాయిషీ స్వీకరించేందుకు వీలు కల్పించింది. 23న మంత్రి కొండా సురేఖ కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం కేసు నమోదు చేయాలా? వద్దా? అనే అంశాన్ని కోర్టు పరిశీలిస్తుంది. మంత్రికి లంగర్ హౌస్ పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు.

రాష్ట్రంలో భిన్న వాతావరణం

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో రాగల మూడురోజులు వివిధ జిల్లాల్లో వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, నల్లగొండ, వికారాబాద్, వనపర్తి తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి.

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్. చిత్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు పల్లె రవికుమార్, గెల్లు శ్రీనివాస్

నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలిచ్చారా?

- కేసీఆర్ ఇచ్చినవాటినే భర్తీ చేసినట్టు చెప్పకుంటున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ సర్కారు హయాంలో 1.6 లక్షల ఖాళీలు భర్తీ
- వేలాది పోస్టులకు పరీక్షలు జరిపాం
- తెలంగాణ ఉద్యమంలో రేవంత్ ఆనాడు తుపాకీ పట్టుకొని తిరిగారు
- నా బాధ్యతలను నిర్వర్తించా
- మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీకి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాటినే తాము ఇచ్చినట్టుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. మార్కెటింగ్ చేసుకోవడంలో రేవంత్‌రెడ్డిని మించినోళ్లు లేరని ఎద్దేవా చేశారు. తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు కనీసం ఖాళీల సంఖ్య కూడా తేల్చలేదని మండిపడ్డారు. మొదట ఖాళీ ఉద్యోగాల సంఖ్య తేల్చాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఉపాధ్యాయ నియామకాల కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ వేదికగా వాడుకున్నారని విమర్శించారు. కేసీఆర్ హయంలో రికార్డు స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చామని, కానీ, తాము ఇప్పటిలాగా హంగామా చేసి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదని, సరిగా ప్రచారం చేసుకోలేకపోయామని చెప్పారు. 2023 అక్టోబర్ 16 నాటికి 2.32 లక్షల ఉద్యోగాలకు నోటిఫై చేసి, 1,61,572 ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. తాము ఉద్యోగాలు ఇస్తే నియామక పత్రాలు పోస్టులో వెళ్లేవని, ఇప్పుడు ఎల్బీ స్టేడియంలో ఇస్తున్నారని చెప్పారు. కేసీఆర్ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని మంత్రులు అడుగుతున్నారని, ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కకు ఆ వివరాలు తెలియవా? అని ప్రశ్నించారు. ఆ వివరాలు కూడా తెలియకపోతే వారు మంత్రులుగా ఉండటానికి అనర్హులని ఎద్దేవా చేశారు. ఆర్థిక శాఖ అనుమతితోనే ప్రతి ఉద్యోగం భర్తీ అవుతుందని, 1.62 లక్షల ఉద్యోగాలను కేసీఆర్ భర్తీ చేయలేదని ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ నియామకాలు కూడా 2023 సెప్టెంబర్ 6న ఇచ్చిన నోటిఫికేషన్‌కు కొనసాగింపేనని, కేవలం ఆరు వేల ఉద్యోగాలను అదనంగా కలిపి తామే ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ బిడ్డలకు 95% రిజర్వేషన్లు ఉండాలనే లక్ష్యంతోనే కేసీఆర్ కొత్త జోనల్ విధానాన్ని తీసుకొచ్చారని, ఈ నేపథ్యంలో ఉద్యోగాల నియామక ప్రక్రియ ఆలస్యమైందని పేర్కొన్నారు. టీచర్ పోస్టులకు సంబంధించిన అనేక కోర్టు కేసులను పరిష్కరించిందీ కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఉద్యోగాల భర్తీ ఆలస్యం కావడానికి ఇవన్నీ కారణాలేనని, ఇవేవీ తెలియకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఖాళీలను గుర్తించండి

వచ్చే డిసెంబర్ 31లోగా రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో భాగంగా మొదట ఉద్యోగ ఖాళీలను గుర్తించాల్సి ఉంటుందని, కానీ ఇప్పటివరకు ఆ పనే జరగలేదని దుయ్యబట్టారు. కోదండరాం సచివాలయానికి వెళ్లి, ఖాళీలు గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డికి జాబితా ఇవ్వొచ్చు కదా? అని సూచించారు. ఇదే ఎల్బీ స్టేడియంలో 20 వేల మంది నిరుద్యోగులతో సభ పెట్టి ఎన్ని ఖాళీలు ఉన్నాయో రేవంత్‌రెడ్డి చెప్పాలని సవాల్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చాక ప్రచారం చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో రేవంత్ అన్నారని, ఇప్పుడేమో కొరివి దయ్యం అంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

పదవుల కోసం పాకులాడలేదు

తాను తెలంగాణ ఉద్యమంలో ఆరంభం నుంచీ ఉన్నానని, తన చరిత్ర అందరికీ తెలుసునని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. తాను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదని స్పష్టంచేశారు. తాను ప్రొఫెషనల్ న్యాయవాదినని, తెలంగాణ సాధనలో భాగంగా మలివిడత ఉద్యమంలో ప్రత్యక్షంగా భాగస్వామినయ్యానని చెప్పారు. నాడు తెలంగాణ ఉద్యమంపై తుపాకీ పెట్టిన రేవంత్‌రెడ్డా నా గురించి మాట్లాడేది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎంపీ పదవికి రాజీనామా చేసి గెలిచానని, తెలంగాణ కోసం 32 పార్టీలను ఒప్పించేందుకు కేసీఆర్‌తో కలిసి ప్రయత్నించానని వివరించారు. ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గా తెలంగాణ అభివృద్ధి కోసం నిర్వర్తించానని తెలిపారు. రేవంత్‌రెడ్డి కూడా ఎన్నికల్లో ఓడిపోయారనే విషయాన్ని గుర్తించాలని చురకలేశారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, కిశోర్ గౌడ్, బొమ్మెర రామ్మూర్తి పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన అక్కాచెల్లెళ్లతో ఎమ్మెల్యే హరీశ్‌రావు

మెడికల్ విద్యార్థులకు హరీశ్‌రావు బాసట

- నలుగురు కూతుళ్లూ వైద్య విద్యార్థులే
- ఆర్థిక ఇబ్బందుల్లో ఇద్దరు విద్యార్థినులు
- అండగా నిలిచిన మాజీ మంత్రి

సిద్దిపేట, అక్టోబర్ 10: ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్లు సాధించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు వైద్య విద్యార్థులకు మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు బాసటగా నిలిచారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని నర్సాపురానికి చెందిన కొంక శారద-రామచంద్రం దంపతులకు నలుగురు కూతుళ్లు. ఆ నలుగురూ ఎంబీబీఎస్ సీట్ల సాధించడంపై ఎమ్మెల్యే హరీశ్‌రావు సంతోషం వ్యక్తంచేస్తూ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. దర్జీ పని చేస్తూ నలుగురు కూతుళ్లను చదివించడంతో కుమార్తెలు అమ్మానాన్నల కలలను సాకారం చేస్తూ ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. వీరిలో పెద్ద కుమార్తె మమత 2018 ఎంబీబీఎస్ ప్రవేశం పొంది డాక్టర్ చదువును పూర్తి చేసుకుంది. రెండో కుమార్తె మాధవి 2020లో ఎంబీబీఎస్‌లో చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో చదువుతున్నది. ఈ సంవత్సరం మరో ఇద్దరు రోహిణి, రోషిణి జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలోఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఆ విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుపడంతో ఎమ్మెల్యే హరీశ్‌రావు రూ.50 వేలు సహాయం అందించి వారికి తాను న్నానని భరోసా నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం వల్ల అనేక మంది తెలంగాణ బిడ్డలు ఇక్కడే ఎంబీబీఎస్ పూర్తి చేస్తున్నారని తెలిపారు. తెల్లకోటు విప్లవంతో పేద విద్యార్థులు వైద్య విద్య కలను సాకారం చేసుకుంటున్నారని చెప్పారు. కేవలం రూ.10 వేల ఫీజులో డాక్టర్ చదువులు చదవగలుగుతున్నారని పేర్కొన్నారు.

హరీశ్‌కు తల్లిదండ్రుల కృతజ్ఞతలు

'సిద్దిపేట నా కుటుంబం' అనే మాటను హరీశ్‌రావు నోట ఎప్పుడూ వింటుంటామని, కానీ.. నేడు ప్రత్యక్షంగా చూశామని శారద, రాంచంద్రం దంపతులు పేర్కొన్నారు. సిద్దిపేట కుటుంబ పెద్ద తమకు అండగా నిలిచారని, ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయని సంతోషం పంచుకునేందుకు హరీశ్‌రావు దగ్గరికి వచ్చామని, తమ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన ఆయనకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని చెప్పారు. విద్య విషయంలో తాను ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని మరోసారి చాటి చెప్పారని, గతంలోనూ ఇద్దరు మెడికల్ విద్యార్థులకు, ముగ్గురు నర్సింగ్ విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చారని, నేడు మరోసారి ఇద్దరు వైద్య విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి హరీశ్‌రావు మానవత్వాన్ని చాటుకున్నారని వివరించారు.

మాకు తులం బంగారం ఇయ్యాలె

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో మాట్లాడుతున్న మహిళా లబ్ధిదారులు

- ప్రశాంత్‌రెడ్డికి మహిళల విజ్ఞప్తి
- ప్రభుత్వంతో అసెంబ్లీలో కొట్లాడుతా
- మహిళలకు మాజీ మంత్రి హామీ

మోర్తాడ్, అక్టోబర్ 10: కల్యాణలక్ష్మి చెక్కుతోపాటు రేవంత్‌రెడ్డి ఇస్తామన్న తులం బంగారం ఏమైందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్, మెండోరా, ఏర్గట్లలో గురువారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు తులం బంగారం కోసం నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దగ్గరకు వచ్చి తమ గోడు వెల్లబోసుకున్నారు. 'చాక్లెట్ ఇస్తా సప్పరియ్యుండ్రి అన్నట్టు జేసిండ్రు కాంగ్రెసోళ్లు. ఎన్నికలప్పుడు కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తమన్నరు. ఏది?' అని మహిళలు వాపోయారు. 'మాటిచ్చినప్పుడు మాట తప్పద్దు. మాకూ తులం బంగారం ఇయ్యాలె' అని అన్నారు. దీంతో స్పందించిన వేముల.. ఆడబిడ్డల పక్షాన మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని, మీ తరపున తులం బంగారం కోసం అసెంబ్లీలో కొట్లాడుతానని ఎమ్మెల్యే మహిళలకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎగ్గొట్టిన తీరుపై ప్రశాంత్‌రెడ్డి వివరిస్తుండగా, కాంగ్రెస్ నేతలు అడ్డు తగిలారు. ఈ క్రమంలో వాగ్వాదం జరుగడంతో పోలీసులు వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలను బయటకు తీసుకెళ్లారు.

కేసీఆర్ ఉద్యోగాలకు రేవంత్ కలరింగ్

- బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ నియామకాల్లో సొమ్మొకరిది.. సోకొకరిది.. అన్న సామెతను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఉద్యోగ నియామకాలను పూర్తిచేస్తే, నేడు నియామక పత్రాలను అందజేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి తానే ఇచ్చినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. నియామక పత్రాలు అందజేసే పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి బూతుపురాణం వల్లెవేస్తూ కాలక్షేపం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన ఉద్యోగులకు బూతుపురాణం సిలబస్‌ను నేర్పుతున్నట్టుగా ఉన్నదని మండిపడ్డారు. కేసీఆర్‌ను తిట్టడానికి, కొత్త ఉద్యోగులకు బూతులు నేర్పడానికే అనే రీతిలో సీఎం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నియామక పత్రాలు ఇచ్చిన ప్రతీసారి అభ్యర్థులను ప్రత్యేక బస్సులు పెట్టి జిల్లాల నుంచి పిలిపిస్తున్నారని సతీశ్‌రెడ్డి పేర్కొన్నారు. వారికి బూతులు వల్లెవేస్తూ సీఎం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

రేవంత్‌రెడ్డే అసలైన కొరివి దయ్యం

- స్థాయి మరిచి సీఎం దుర్భాషలు
- పిచ్చోడి చేతిలో రాయిలా పాలన
- కాంగ్రెస్ పాలనలోనే చెరువుల కబ్జా
- బీఆర్ఎస్ నేతలు బాలరాజు యాదవ్, శుభప్రద్ పటేల్

హైదరాబాద్, అక్టోబరు 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజలపాలిట అసలు కొరివి దయ్యం సీఎం రేవంత్‌రెడ్డేనని రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని అన్నివర్గాల పాలిట బూతంలా మారారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడానికే సీఎం పదవి రాలేదనే విషయాన్ని రేవంత్ గ్రహించాలని, మాటలు మాని చేతల మీద దృష్టి సారించాలని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనలోనే చెరువులు మాయమయ్యాయని, తొలి నాళ్లలో 70 వేల చెరువులు ఉండగా, 2014 నాటికి 46 వేలకు ఆ సంఖ్య తగ్గిందని తెలిపారు. వీటికి కారణం ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. చెరువులపై దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నదని పేర్కొన్నారు. చెరువుల ఆక్రమణ, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై ప్రభుత్వం ప్రజలను గందరగోళపరిచే ప్రకటనలు చేస్తున్నదని విమర్శించారు. దసరా పండుగ ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను కష్టపెడుతున్నదని మండిపడ్డారు. పది నెలలైనా తన మంత్రివర్గాన్ని రేవంత్‌రెడ్డి ఎందుకు విస్తరించలేదని ప్రశ్నించారు. కేంద్రం నుంచి నిధులను రాబట్టడంలో సీఎంగా ఆయన విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని ధ్వజమెత్తారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్ విమర్శించారు. ఉద్యోగ నియామకాలపై ముఖ్యమంత్రి అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రేవంత్ ఇప్పటిదాకా ఇచ్చిన ఉద్యోగాలు ఆరు వేలేనని, తప్పుడు మాటలు మాట్లాడిన సీఎం నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలన పూర్తి కావస్తున్నదని, రెండు లక్షల ఉద్యోగాలు ఏవని ప్రశ్నించారు.

మేస్త్రీ ఇంట్లో మెరిసిన ఆణిముత్యం

- పట్టుబట్టి.. కొలువులు గొట్టి
- 6 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి..
- ఆదర్శంగా జమ్మికుంట యువకుడు

జమ్మికుంట, అక్టోబర్ 10: చిన్నపాటి ఉద్యోగం సాధించాలంటేనే గగనమయ్యే ఈ రోజుల్లో.. కేవలం పది నెలల కాలంలో ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు ఓ యువకుడు. ఎలాంటి కోచింగ్‌లు తీసుకోకుండా.. ఆరు కొలువులు కొల్లగొట్టి ఆదర్శంగా నిలిచాడు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన ఆకునూరు రాజు-స్వరూప దంపతుల కొడుకు వినయ్ కాకతీయ వర్సిటీలో బీపీఈఈడీ, ఉస్మానియాలో ఎంపీఈడీ పూర్తి చేశాడు. వినయ్ రెజ్లింగ్‌లో రాష్ట్ర, జాతీయ పతకాలు సాధించాడు. 2023 నుంచి ఇప్పటి వరకు డీఎస్సీ స్కూల్స్ పీఈటీ ఫలితాల్లో స్టేట్ ప్రథమ ర్యాంకు, డీఎస్సీ ఎస్ఏ (పీడీ) స్టేట్ రెండో ర్యాంకు, హైదరాబాద్ జిల్లా నాన్ లోకల్ కోటాలో ఫస్ట్ ర్యాంక్, క్వాలిఫైడ్ జేఆర్ఎఫ్‌ను, గురుకుల (పీడీ) రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు, పీ అండ్ హెచ్‌ఈగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం పొందాడు. ప్రస్తుతం ఝరాసంఘంలో పీ అండ్ హెచ్‌ఈగా విధులు నిర్వర్తిస్తున్నాడు.

इंकॉइस INCOIS

भारतीय राष्ट्र महासागर सूचना सेवा केंद्र (इंकॉइस)

Indian Nation Center for Ocean Information Services (INCOIS)

संदभ: इंकॉइस: पीयूआर 25/2024
Ref: INCOIS: PUR. 25/2024

अक्टूबर 10,2024
October 10, 2024

अंडमान और निकोबार द्वीप समूह में संपूर्णआधार पर सबमरीन केबल मल्टी-पैरामीटर वेधशाला की स्थापना के लिए रुचि की अभिव्यक्ति (ईओआई)

Expression of Interest (EOI) for Establishment of Submarine Cable Multi - Parameter Observatory in Andaman and Nicobar Islands on turn key basis

भारतीय राष्ट्र महासागर सूचना सेवा केंद्र (इंकॉइस)विभिन्न महासागर संबंधी सेवाएं वृहद रूप मे हितधारकों को प्रदान करता है।इंकॉइससबमरीन केबल्ड मल्टी-पैरामीटर वेधशाला (आई.एस.सी.ओ)जलवायु अनुसंधान के साथ-साथ सुनामी और तूफान की पूर्व चेतावनी से संबंधित परिचालन अनुप्रयोगों के लिए पृथ्वी विज्ञान मंत्रालय द्वारा डीप ओशन मिशन के तहत एक अग्रणी पहल है।

Indian National Centre for Ocean Information Services (INCOIS), provides various ocean-related services to a range of stakeholders. INCOIS Submarine Cabled Multi-Parameter Observatory (ISCO) is a pioneering initiative under the Deep Ocean Mission by the Ministry of Earth Sciences (MoES) for climate research as well as operational applications related to tsunami and storm surge early warning.

इंकॉइस ने संपूर्ण आधार पर अंडमान और निकोबार द्वीप समूह में सबमरीन केबल मल्टी-पैरामीटर वेधशाला की स्थापना के लिए रुचि की अभिव्यक्ति (अप्रतिबंध / गैर-प्रतिबद्ध) आमंत्रित की है। कार्य का वस्तृत विवरण अक्टूबर 11, 2024 से निविदा कॉलम के तहत www.incois.gov.in से डाउनलोड किया जा सकता है।रुचि की अभिव्यक्ति के अनुरोध में निर्देशित पूर्व-योग्यता मानदंडों को पूरा करने वाले इच्छुक बोलीदाता इस प्रक्रिया में भाग ले सकते हैं।

INCOIS invites Expression of Interest (EOI) (Non – Committal) for Establishment of Submarine Cable Multi - Parameter Observatory in Andaman and Nicobar Islands on turnkey basis. Broad scope of work can be downloaded from www.incois.gov.in under tender column from October **11**, 2024. Interested bidders fulfilling pre-qualification criteria as stated in the request for EOI may participate in this process.

निर्धारित प्रारूप में आप अपने प्रस्ताव,नवम्बर 12, 2024 को 15:00 बजे या उससे पहले नीचे दिए गए पते पर संदर्भ संख्या और नियत तिथि अंकित सीलबंद लिफाफे में डाक के माध्यम से या हाथों द्वारा भेज सकते है।

The offers/proposals in the prescribed format shall be submitted in sealed covers superscribed the reference number and the due date to the below address through post or by hand on or before 15:00 Hrs of **November12**, 2024.

Postal Address	Location Address
Indian National Centre for Ocean Information Services (INCOIS), Ministry of Earth Sciences, Govt. of India, "Ocean Valley", Pragathi Nagar (BO), Nizampet (SO), Hyderabad - 500 090	Indian National Centre for Ocean Information Services (INCOIS), Ministry of Earth Sciences, Govt. of India, "Ocean Valley", Survey No.342/3, Beside ALEAP, Near Pragathi Nagar, Opp. JNTU-Kukatpally, Hyderabad 500 090, Ph.No.040-2388 6000 , Fax No.040-23892910

क्रय एवं भंडार अधिकारी, इंकॉइस
Purchase and Stores Officer, INCOIS